
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శుక్రవారం 28, మార్చి 2025
సంపుటి : 15
సంచిక : 157
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్



## త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు

- ఓలా, ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం
- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

వార్త 2లో

# డిలిమిటేషన్ సౌత్‌కు నష్టం

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తే లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఏపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానంలో సిఎం రేవంత్

2లో



డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి.



## అసెంబ్లీలో కాగ్ నివేదిక

ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి
బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

పూర్తి 2లో

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



పూర్తి 2లో

## ప్లాస్టిక్‌ను ఎవరూ వాడొద్దు

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ స్టీల్ క్యారియర్ అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'సే నో టు ప్లాస్టిక్' అనే నినాదంతో తెలంగాణ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులకు ఆమె జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ క్యారియర్, బట్ట సంచులను పంపిణీ చేశారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడవద్దని, పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా 'ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) మెంబర్ సెక్రటరీ రవి పాల్గొన్నారు.



## దేవాదుల పూర్తికి చర్యలు

### : మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :** భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు దేవాదుల ప్రాజెక్టు పంపులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉందని అన్నారు. ఇందులో థర్డ్ ఫేజ్ దేవన్నపేట పంప్ హౌజ్?ను తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.



## హెచ్‌సీయుసీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

పూర్తి 2లో

హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు.

# కక్ష సాధింపు మీదా! నాదా!!

- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పుల కుప్ప చేసి అప్పగించారు
- అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
- కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం
- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

పూర్తి 2లో




తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.

# అసెంబ్లీలో కాగ్ నివేదిక

## ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి

## బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ సమావేశాల్లో చివరిరోజు రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# హెచ్‌సీయుసీ భూముల వేలాన్ని విరమించుకోవాలి

## సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

## వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం


**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అవయవదానంతో ఎందరో జీవితాలతో వెలుగు నింపవచ్చునని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. పిల్లలకు అవయవదానంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మంచిఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో అవయవదానం బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ దానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తేవాలని చెప్పారు. ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. సభ్యులు ముందుకు వస్తే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామన్నారు.



అవయవదానంపై మొదటి సంతకం తానే చేస్తానని వెల్లడించారు. అవయవదానం గొప్ప మానవీయ చర్య అని, మరింత మందికి జీవితాన్నిస్తుందని పేర్కొన్నారు.

# డిలిమిటేషన్ సౌత్‌కు నష్టం

## జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తే లేదు

## 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం

## 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

## కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతి పదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డిలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు-చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు

## ఓలా, ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం

## కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్‌ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయి స్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు-సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

# కక్ష సాధింపు మీదా! నాదా!!

## నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు

## తెలంగాణను అప్పుల కుప్ప చేసి అప్పగించారు

## అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది

## కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు

## కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు ఆందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# తెలుగు వెలుగుల మాటల సిరి ప్రాసల ఝరి కళాశ్రీ ప్రవీణ్





- వ్యాఖ్యాతగా రాణిస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్
- జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పలు కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా
- తెలుగు భాషకు తన మాట, పాట ద్వారా చేయూత

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సభలోని ఆహుతులను తన మాటలతో ఆకట్టుకొని, సందర్భోచిత కవితలు, పాటల ద్వారా సభికులను ఉత్సాహపరస్తూ, తెలుగు భాషలో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ,సాహితీ, కళా ప్రక్రియలలో భాగమైన వ్యాఖ్యానానికి తనదైన శైలిలో న్యాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. సౌరం ప్రవీణ్ కుమార్, హనుమకొండ జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో బాలల పరిరక్షణ అధికారిగా (ఒప్పంద ప్రాతిపదికన) విధులు నిర్వహిస్తూ ప్రవృత్తి పరంగా కవిగా, రచయితగా, గాయకుడిగా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వ్యాఖ్యాతగా తన ప్రతిభను చాటుతున్నాడు.వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగెంలో 1991-1992 విద్యాసంవత్సరంలో 10 వ తరగతి చదివే రోజుల్లోనే కళా రంగం పై దృష్టి సారించి, అనంతరం వరంగల్ లో ఇంటర్ డిగ్రీ అనంతరం సోషల్ వర్క్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక వేదికలపై జానపద, సామాజిక చైతన్య గీతాలు పాడి అనేక ప్రశంసలు పొందారు.పాటకు తొలి గురువులు తన తల్లి తండ్రులు సౌరం వజ్రమ్మ షడ్రక్, తదుపరి మిత్రుడు చిలువేరు శ్రీనివాస్, సింగారపు బాబు, పర్కాల శ్యాంసన్, మెట్టుపల్లి మల్లయ్య బొజ్జ సురేష్, మెట్టుపల్లి కొమురయ్య, మాంకాలి ప్రభాకర్ ల ప్రోత్సాహంతో సాంస్కృతిక రంగంలో రాణించారు.పుస్తకాలు చదవడం, పాటలు, కవితలు రాయడం, సామాజిక సమస్యలపై, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వ్యాసాలు వ్రాయడం, పుస్తకాలకు సమీక్షలు వ్రాయడం తన ప్రవృత్తి లో భాగమైంది.కళాశ్రీ ప్రవీణ్ గా ద్వితీయ నామకరణంతో సాహితీ సాంస్కృతిక రంగంలో అరంగేట్రం చేసిన ప్రవీణ్ కుమార్ తొలుత పలు జానపద కళా బృందాలతో కలిసి వారి పాటలకు వంత పాడేవాడు, అనతి కాలంలో కళామతల్లి ముద్దు బిడ్డలు దివంగత వరంగల్ శంకర్, దీకొండ సారంగపాణి లాంటి అగ్రశ్రేణి గాయకులతో కలిసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో తన గళం వినిపించాడు, అంతటితో సంతృప్తి చెందక రచనా వ్యాసంగం వైపు దృష్టి మళ్లించి వర్ధమాన కవిగా, రచయితగా అనేక వేదికలపై తనను తాను నిరూపించుకున్నాడు.తదుపరి తెలుగు భాషపై మక్కువతో 2018 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమమైనా, ఏదేని సాహితీ సాంస్కృతిక కార్యక్రమమైనా వ్యాఖ్యాతగా కళాశ్రీ ప్రవీణ్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో లబ్ద ప్రతిష్టులైన కవుల సమక్షంలో ఏర్పాటు కార్యక్ర మానికి వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, ఏనుగు నరసింహా రెడ్డి, ప్రముఖ పత్రిక సంపాదకుడు బైస దేవదాస్, ప్రముఖ కవయిత్రి ఆయినంపూడి శ్రీలక్ష్మి, రమాదేవి కులకర్ణి లతో శభాష్ అనిపించుకొని అదే వేదికపై కణిక ఆత్మీయ పురస్కారం అందుకున్నాడు. ప్రముఖ వ్యాఖ్యాతలైన మఖ్దూమ్, ఆల్ ఇండియా రేడియో పూర్వ కార్యక్రమ నిర్వాహకులు మడిపెల్లి దక్షిణామూర్తి, ప్రముఖ కవి అన్వర్ ల వ్యాఖ్యానంతో స్ఫూర్తిపొంది తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నాడు. హనుమకొండ జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో జిల్లాలో నిర్వహించే పలు కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం గమనార్హం.భవిష్యత్ లో మరెన్నో కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవరించి తన వృత్తికి, ప్రవృత్తికి న్యాయం చేస్తూ, ఆదరణ కోల్పోతున్న తెలుగు భాషకు జీవం పోయడమే తన లక్ష్యంగా భావించి ఆ దిశలో పయనిస్తున్న ప్రవీణ్ ఆకాంక్ష నెరవేరాలని ఆశిద్దాం. అక్షిత జాతీయ తెలుగు దిన పత్రిక నిండు హృదయం తో అభినందనలు తెలుపుతుంది.




## సర్పంచ్ల అక్రమ అరెస్ట్:




**నిజాంపేట్ అక్షిత న్యూస్:**

నిజాంపేట్ మండల కేంద్రం నారాయణఖేడ్ నియోజకవర్గ%శీ% మండల%శీ%లో వివిధ గ్రామాలలోని సర్పంచ్లను నారాయణఖేడ్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది.సర్పంచులు మాట్లాడుతూ మా యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించకుండా మాటిమాటికి పోలీస్ స్టేషన్కు తీసుకురావడం చాలా బాధాకరం అన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచులు స్థానం వేరైతే ఈ ప్రభుత్వం సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల యొక్క నిధులు ఇవ్వకుండా పదేపదే పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం చాలా బాధాకరం అన్నారు.మరియు గ్రామాలను అభివృద్ధి పరిచే విధంగా అప్పులు చేసి గ్రామాలను తీర్చిదిద్దగా ఈ ప్రభుత్వం వచ్చి ఒకటి నేను సంవత్సరం అయినా మీరు చెల్లించడం లేదన్నారు.కానీ పదేపదే పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం ఇలా అక్రమంగా అరెస్ట్ చేయడం మానాలని హితోపలికారు ఉన్నవారిలో తుర్కపల్లి సర్పంచ్ పరమేశ్వర్ ,నిజాంపేట్ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి ,రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్ ,నెమలిమెట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, చాప్టర్ తాజా మాజీ సర్పంచ్ సంగప్ప,, సత్యగామా తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం, బానాపూర్ తాజా మాజీ సర్పంచ్ చన్ బసప్ప, డిఎన్టి తాండ తాజ మాజీ సర్పంచ్ రవీందర్ ,నారాయణఖేడ్ మండల తాజా మాజీ కో - అప్టెడ్ నెంబర్ నవాబ్, ఉన్నారు.

## రుణ మాఫీ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల నిరసన

-రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడిచిన ఎవుసం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన క్షణాల్లో అమలు చేస్తా అన్న రుణమాఫీ ఎన్ని డిసెంబర్లు దాటిన ఇంకా జాడ లేదని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడుపు కట్టుకొని కొంత కాలం ఉంటే చెప్పిన హామీలన్నీ క్రమం తప్పకుండా అమలు చేస్తామన్న ప్రభుత్వం మాట మార్చడం మడిమ తిప్పడం చేసింది.కాంగ్రెస్ రుణ మాఫీ పెద్ద బోగస్.అసలు 40, 000 కోట్లు కావాలి రుణ మాఫీ చేయడానికి దానిని 30 వేలకి తరువాత 20వేలకి తీసుకొచ్చి ఇప్పుడు 15 - 16వేల కోట్లు విడుదలకు బడ్జెట్ లో పేర్కొనడం చాలా మోసపూరిత చర్య.తెలంగాణ రైతులను వెన్నుపోటు పొడిచిన సర్కార్ రేవంత్ సర్కార్.రైతులకు తక్షణమే పూర్తిగా రుణమాఫీ చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు శాసనమండలి నందు నిరసన తెలియజేశారు. ఈ నిరసన లో ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ వాణి దేవి ఎమ్మెల్సీ నవీన్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం లో అన్నదానం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సినీ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా భీమ జ్యువెలర్స్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భూక్య సురేందర్ ఆద్వర్యం లో అన్నం ఫౌండేషన్ లో 200 మందికి అన్నదానం చేశారు. రామ్ చరణ్ ఆయురారోగ్యాలతో వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ లింగ స్వామి అలీమ్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ అడెపు చంద్రశేఖర్ కిషోర్ అనురాధ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ



మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్ ఫాలుదా పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డిడి మోహన్ మురళీ డిస్ట్రిబ్యూటర్లు నరేష్ జగదీష్ విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్ తదితరులు ఉన్నారు.



# స్నేహం ఆసరాగా చోరీ

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ ..ఇద్దరు అరెస్ట్

నిందితుడి వద్ద రూ. 20 లక్షల ఆభరణాలు స్వాధీనం

**గాజులరామారం, అక్షిత న్యూస్ :**

బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ అపార్ట్మెంట్ ఫ్లాట్లో ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ. 20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్ మీడియాకు వివరాలు అందించారు. బాచుపల్లి పరిధి ప్రగతి నగర్ కాకతీయ హిల్స్లో మార్చి 22న ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

### స్నేహాన్ని ఆసరాగా చేసుకుని చోరీ

దర్యాప్తులో పాత నేరస్తుడు మహమ్మద్ నాసర్ ఈ కేసులో నేరం చేసినట్టు గుర్తించారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఆ ఇంటి యజమానురాలు అతని రెండవ భార్య శోభ రాణి స్నేహితురాలు అని తేలింది. స్నేహితురాలు నిత్యం బంగారు ఆభరణాలు ధరించడాన్ని గమనించి, నాసర్ ఆమె ఇంట్లో భారీగా బంగారం ఉంటుందని అంచనా వేశాడు. తన భార్యతో కలిసి చోరీకి పన్నాగం పన్నాడు. మార్చి 22న ఆ ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న నాసర్, తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను పగులగొట్టి 25 తులాల బంగారు, 15 తులాల వెండి ఆభరణాలు దొంగిలించాడు. అనంతరం వాటిని తన భార్య శోభారాణి వద్ద ఉంచాడు.

### చోరీ చేసిన ఆభరణాలతో పట్టుబడ్డ నిందితుడు

మార్చి 26న నాసర్ ఆభరణాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బాచుపల్లి పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి మొత్తం రూ. 20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నాసర్ గతంలో ఆరు కేసుల్లో నేరాలు చేసి జైలు శిక్ష అనుభవించాడు. గతంలో పి.డి యాక్ట్ కింద జైలుకు పంపించామని, అక్కడి నుంచి విడుదలైన తర్వాత మారకుండా మళ్లీ నేరాలకు పాల్పడ్డాడని డీసీపీ తెలిపారు.

### సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం షేర్ చేయొద్దు ... డీసీపీ సూచన

ఈ కేసు గురించి మాట్లాడుతున్న డీసీపీ కె. సురేష్ కుమార్, నివాసితులు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా తమ సెలవులు, ట్రిప్స్, ఇంట్లో ఎవరూ లేని సమయం వంటి




సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించొద్దని హెచ్చరించారు. "ఈ రోజుల్లో నేరస్తులు సోషల్ మీడియాను గమనిస్తూ, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా తీసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ప్రజలు తాము ఇంట్లో లేని సమయంలో ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్లలో ఎక్కడికెళ్లిన వివరాలను పోస్టు చేయకూడదు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని చెప్పే విధంగా సమాచారాన్ని బహిరంగంగా ఉంచొద్దు," అని ఆయన సూచించారు.

### నిందితులు రిమాండ్

నిందితుడు నాసర్, అతని రెండవ భార్య శోభ రాణిని రిమాండ్కు తరలించినట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన బాచుపల్లి పోలీస్ టీమ్ను అభినందిస్తూ, వారికి డీసీపీ రివార్డులు అందజేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# విద్యుత్ మాయాజాలం

## సంపాదకీయం...

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపింది. కూటమి పార్టీలు, చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలో చార్జీలు పెంచలేదని, రాబోయే నాలుగేళ్లు భారం వెయ్యబోమని చంద్రబాబు నమ్మబలుకుతున్నారు. ఇది పచ్చి అబద్ధం. గత తొమ్మిది నెలల్లో రెండు దఫాలుగా రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు పెట్టింది. విద్యుత్ సంస్థలను మూడు ముక్కలు చేశారు. ఉత్పత్తి రంగంలో ప్రైవేటు సంస్థలను దించారు. విద్యుత్ చార్జీలు చెల్లించిన సంవత్సరం లేదా ఐదు సంవత్సరాల తర్వాత లెక్కలు చూసి, ఆదాయం కంటే ఖర్చులు పెరిగితే ఆ తేడాని జనం నుండే వసూలు చేసే సర్దుబాటు చార్జీల విధానాన్ని ఆనాడు ప్రవేశపెట్టారు. వాటినే ట్రూ అప్, ఆ తర్వాత సర్దుబాటు చార్జీలు (ఫ్యూయల్ పవర్ పర్చేజింగ్ కాస్ట్ ఎడ్జస్ట్‌మెంట్-ఎఫ్.పి.పి.సి.ఎ)గా పిలుస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీలను ఐదు సంవత్సరాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి లెక్కించి ఆ భారం మొత్తాన్ని నెల నెలా బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదం.

### అసలు కంటే కొసరు ఎక్కువ

ప్రతి ఒక్కరి నెల విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వ బండారం బట్టబయలవుతుంది. బిల్లులలో నెలసరి వాడుకున్న విద్యుత్ యూనిట్లు, దానిపై వసూలు చేస్తున్న ఎనర్జీ చార్జీలు ఉంటాయి. నివాసాలకు యూనిట్ రూ.1.90 పైసల నుండి స్లాబు ప్రకారం పది రూపాయల వరకు వసూలు చేస్తారు. నివాసం కాని షాపులు, ఇతర సంస్థలకు అధిక స్లాబులు ఉంటాయి. ఈ చార్జీలలో పెద్ద మార్పులు లేవు. కానీ బిల్లులు మాత్రం పెరుగుతున్నాయి. ఇందులోనే మోసం ఉంది. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఆలస్యమైందనే సాకుతో రూ.25 సర్ చార్జీలు, ఇంకా ఆలస్యమైతే కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని మళ్లీ రీకనెక్షన్ చార్జీలు%ా%ఇవన్నీ వసూలు చేస్తున్నారు. మరోవైపు గత 32 నెలల నుండి 2014-19లో వినియోగించుకున్న విద్యుత్‌పై ట్రూ అప్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరో 4 నెలలు అవి కొనసాగుతాయి. ఇవి కాకుండా 2022-23, 2023-24 సంవత్సరాల్లో కట్టిన బిల్లులపై మళ్ళీ అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా వేశారు. అది బిల్లుల్లో కలుపుతున్నారు. 2026 నవంబర్ వరకు ఇవి కొనసాగుతాయి. ప్రతి నెలా గత నెలలో వాడిన కరెంటుపై యూనిట్‌కి 40 పైసలు చొప్పున మరుసటి నెలలో మరొక సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) వసూలు చేసి ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నది. ఒక్కొక్క యూనిట్‌కి ఆరు పైసలు వసూలు చేస్తున్నారు. నివాసం కాకుండా చిన్నా చితక వ్యాపారాలేగాక పెద్ద సంస్థలకు కూడా ఇప్పటి దాకా వసూలు చేస్తున్న యూనిట్‌కు 6 పైసలను ఒకేసారి 100 పైసలకు సుంకం పెంచారు. వైసిపి ప్రభుత్వం ఈ రకంగా పెంచితే కోర్టు నిలుపుదల చేసింది. కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి 100 పైసలు వసూలు చేయటానికి చట్టబద్ధత కల్పించింది. అంటే విద్యుత్ సుంకం ఒకే సారి 15 రెట్లు (1566 శాతం) పెంచింది. వేల కోట్లు దండుకుంటున్నది. ఇదే కాకుండా ప్రతి ఇంటిలో తనిఖీలు చేసి ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు, ఇతర గృహోపకరణాలు అదనంగా ఉన్నాయని సాకు చెప్పి అదనపు లోడ్ పేరుతో వేల రూపాయలు జనం నెత్తిన అదనపు లోడ్ చార్జీలు వసూలు చేయటం నిత్యకృత్యంగా మారింది. దానికి ఇప్పుడు రాయితీ ప్రకటించి, స్వచ్ఛందంగా మీరే వెళ్లి దరఖాస్తు పెట్టుకుని 50 శాతం కడితే చాలని ఇంకొక నాటకానికి ప్రభుత్వం తెరదీసింది. రైల్వేలు వాడే కరెంటు చార్జీలు పెంచడంతో రైల్వే ప్రయాణికులపై భారం పడింది. పరిశ్రమలలో తయారయ్యే సరుకుల ధరలూ పెరిగాయి. స్థానిక సంస్థలలో మంచినీరు, డ్రైనేజి, వీధిలైట్లపై




కరెంటు చార్జీలు పెంచడంతో స్థానిక సంస్థలలో మళ్లీ పన్నులు పెంచుతున్నారు. విద్యుత్ ప్రత్యక్ష భారాలేగాక, పరోక్ష భారాలూ ఎన్నో వున్నాయి. విద్యుత్ భారాలు భరించలేక కొన్ని పరిశ్రమలు మూతబడుతున్నాయి. ఉపాధి దెబ్బతింటున్నది. అభివృద్ధి మందగిస్తున్నది. చార్జీలు పెంచలేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, నియంత్రణ మండలి, అధికారులు అందరూ నమ్మబలుకుతున్నారు. గత సంవత్సరాలలో వాడుకున్న విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి వసూలు చేయడం కాదా! కానీ ముక్కలు ముక్కలుగా దొంగ చాటున ప్రజల కళ్ళుగప్పి రకరకాల పేర్లతో జనం జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇది నూతన దోపిడీ. ప్రజలను మభ్యపరిచే కుట్ర. భారాలు లేవంటూనే ప్రజల ముక్కు పిండి వసూలు చేసే కుతంత్రం. ప్రజలు వీటిని గమనించి తిప్పికొట్టాలి.

### ముందుంది మొసళ్ళ పండగ

ఇంతటితో ఆగలేదు. భవిష్యత్తులో మరిన్ని భారాలు పడనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యుత్ కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదేశాలు ఇచ్చింది. మోడీకి, కేంద్రానికి లొంగి గత వైసిపి ప్రభుత్వం షరతులకు లొంగింది. ఆ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అదానీ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు గత ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు ప్రతిఘటించారు. ఎన్నికలలో ఎజెండాగా మారింది. తాత్కాలికంగా పంపు సెట్లకు మీటర్ల బిగింపు ఆగింది. కానీ కార్యాలయాలకు కూటమి సర్కార్ స్మార్ట్ మీటర్లు బిగించింది. ఆ తరువాత చిన్న, మధ్యతరగతి వ్యాపారులు మొదలు అన్ని సంస్థలకు మీటర్లు బిగిస్తున్నది. తదుపరి 200 యూనిట్ల పైన వినియోగించే గృహాలన్నింటికీ ఈ మీటర్లు బిగిస్తారు. ఆ తదుపరి ప్రతి ఇంటికి మీటర్ బిగిస్తారు. ఇవన్నీ అదాని సంస్థకు చెందిన మీటర్లే. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారు. హైకోర్టులో టిడిపి నేతలు కేసు వేశారు. అదే కూటమి ప్రభుత్వం నేడు శరవేగంగా మీటర్లు బిగిస్తోంది. ఈ మీటర్ పేరుతో ప్రజలకు ఉరి తాళ్లు బిగిస్తున్నారు. సెల్ ఫోన్ తరహాలో ఈ మీటర్ ద్వారా ముందస్తుగా (ప్రీపెయిడ్) కార్డు వేసుకోవాలి. కొనుగోలు చేసిన విద్యుత్ వినియోగం ముగిసేలోపే మళ్ళీ రీచార్జ్ చేయించుకోవాలి. అంటే బిల్లులు ముందే చెల్లించాలి.

## ప్రజల పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వం





**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లాలోని అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామ ప్రజల పోరాటాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అర్జున్ పట్ల మరియు కమలాయపల్లి గ్రామాలను మద్దూర్ మండలం నుండి చేర్యాల మండలంలోకి కలుపుతూ ఉత్తరువు జారీ చేసిన ప్రభుత్వం. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామ ప్రజలు, నాయకులు గత 40 సంవత్సరాల పోరాట ఫలితమే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి చేర్యాల మండలంలో ఈ రెండు గ్రామాలను కలిపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి గిరికొండ రెడ్డి, చేర్యాల మండల మండల అధ్యక్షులు కొమ్ము రవి, పిఎస్సి చైర్మన్ కృష్ణ, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగపాక కుమార్, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజ్, మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మరియు చంద్రశేఖర్, భూమయ్య గౌడ్, శ్రీశైలం, రామచంద్రం, నరసింహులు, బాబు, సురేష్, కుమార్ మరియు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని పన్య నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంగోతు యాకూబ్ తండ్రి ఆంగోతు దేవోజి, జయరామ్ తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ నానమ్మ బీకి, జగన్నాధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మచ్చకుమార్ తండ్రి మచ్చ సాయిలు, మండల కేంద్రానికి చెందిన కస్రబోయిన కొమురయ్య, గత కొద్ది రోజుల క్రితం వివిధ కారణాలతో మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి, కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించిన పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

## రీచ్ ఇండియా చర్చ్ ఆధ్వర్యంలో దైవ సేవకులకు అభిషేకారాధన

### రీచ్ ఇండియా సంస్థ చైర్మన్ రెవ. డాక్టర్. లాకునాయక్ - రెవ. డాక్టర్. రేణుక ధరవత్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని బిబి గూడెం ఎల్.ఎన్.డి నగర్ రీచ్ ఇండియా చర్చి నందు వర్తమానికులు రెవరెండ్ డాక్టర్. లాకు నాయక్ రేణుక భాయ్ సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రభువు సేవలో తర్ఫీదు పొందిన దైవ సేవకులకు అభిషేక ఆరాధన నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి యేసుప్రభు వారి బోధనలు తెలియజేసి ప్రపంచ శాంతి కొరకు బైబిల్ ప్రకటనలను బోధించి ప్రజలకు చేరువలో మంచి సేవ చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రీచ్ ఇండియా సంస్థ తరపున దాదాపు 100 మంది పాస్టర్లుగా నూతన అభిషేకం పొందినారు ఈ కార్యక్రమంలో రెవ పాస్టర్లు డాక్టర్. సైదా నాయక్, రెవ డాక్టర్. లింగ నాయక్, రెవ డాక్టర్ డానియల్ నాయక్, రెవ పేతురు నాయక్, రెవ సుందర్ నాయక్, రెవ మల్సూర్ నాయక్, రెవ శ్రీను నాయక్ మరియు సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గబ్రియేలు, గౌరవ అధ్యక్షులు, రెవ జాన్ మార్క్ బిషప్. దుర్గం ప్రభాకర్ ఇరుగు సాంసోను, జలగం జేమ్స్, పి. మార్క్ తదితరులు పాల్గొన్నారు.




## బిసి నేత మారంచే ముస్లిం పేదలకు రంజాన్ కిట్లు





**మిర్యాలగూడ, మార్చి 27 అక్షిత ప్రతినిధి :**

మారం నాగభూషణం జ్ఞాపకార్ధంగా సేవా కార్యక్రమాలు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జ్యోతిబాపూలే భవనంలో రంజాన్ మాసం సందర్భంగా మారం నాగభూషణం తండ్రి జ్ఞాపకార్ధంగా గురువారం నిర్వహించారు. వారి తరపున సేవా కార్యక్రమాలు తల్లి మారం రామ్ బాయమ్మ బిసి నేత మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖలో ఉద్యోగం చేసుకుంటూ కొద్దిపాటి సమయంలో నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు ముస్లిం నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లు బీసీ భవన్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు హమీద్, ఆలిండియా కిసాన్ సభ నాయకులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది మారం శ్రీనివాస్ ఇలా పేదలకు రంజాన్ కిట్లు అందించి మతసామరస్యాని చాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హాఫీజ్ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

### ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

**అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్శానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జుూాచీఎతీఱఒఱఅటశీ% ప్రకారం, %ఔజూ, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్టులలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని %ఔజూ% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.





## సన్?రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు ఆకాశ్‌చోప్రా సూచనలు

**అక్షిత ప్రతినిధి :**

గత ఐపీఎల్ సీజన్? నుంచి సర్?రైజర్స్? హైదరాబాద్? జట్టు అన్?స్టాపబుల్?గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్? కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్? కిషన్? రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్?లోనే రాజస్థాన్? రాయల్స్?ను చిత్తు చేసింది ఎస్?ఆర్?హెచ్?. రాయల్స్?కు 286/6 టార్గెట్ హైదరాబాద్? ఇచ్చింది. ఈ జట్టులోని టాప్? ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు.ఇషాన్ కిషన్? 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్? ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. "ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం %వూా+%కి మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు" అని అన్నాడు.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..

### ఏప్రిల్ 1 నుంచే అమలు

### గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం

### ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు

### ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

### వేల కోట్లలో నష్టం


2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వైర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లెవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది.ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

### ట్రంప్ భేటీలోనే..

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

### నిపుణుల మాటేంటి?

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

## టారిఫ్‌లతో ఫార్మా కుదేలు

### అమెరికా సుంకాలు ఆందోళనకరం

### దేశీయ ఔషధ ఎగుమతుల్లో అగ్రరాజ్యం వాటా 31 శాతం

### మరింత ప్రియంకానున్న మందులు

### టారిఫ్ ప్రతిపాదనతో తగ్గనున్న విదేశీ మారకం

### రాజ్యసభలో ఎంపీ పార్థసారథిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత ఫార్మా రంగంపై అమెరికా విధించనున్న సుంకాలపై బీఆర్ఎస్ ఎంపీ బండి పార్థసారథిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన టారిఫ్‌లు ఎప్పుడైనా అమల్లోకి రావచ్చని, ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. 30 లక్షలకుపైగా భారతీయుల ఉద్యోగ భద్రతకు దీనివల్ల ముప్పు వాటిల్లుతుందన్న ఆవేదనను వెలిబుచ్చారు. రాజ్యసభలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'గత ఏడాది అమెరికాకు భారత్ నుంచి సుమారు 9 బిలియన్ డాలర్ల విలువైన (రూ.74,000 కోట్లు) ఔషధ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. మున్ముందు ఈ ఎగుమతులు మరింతగా పెరుగుతాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార మహాజన సభ

## సహకార సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ప్రాథమిక వ్యవసాయ సంఘం తొండ హెచ్ క్యు తిరుమలగిరి యొక్క మహాజన సభ సమావేశం సంఘ కార్యాలయం నందు అధ్యక్షులు పాలేపు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఇట్టి సమావేశానికి సంఘ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం ధాన్యం కొనుగోలు సెంటర్లు నిర్వహించుట రైతులకు రుణాలు మంజూరు చేయుట ఎరువుల పంపిణీ చేయుట కొత్త రైతులకు క్రాప్ లోన్స్ మంజూరు చేయుట గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు బానోత్ కిష్టు నాయక్,భూతం రవీందర్, రావుల సత్తయ్య, అవిలయ్య,లావుడ్యా రంజా నాయక్, లోడే అవిలయ్య, వంగాల స్వర్ణలత రైతులు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ అందజేత..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

చిన్న వయసులోనే పెద్ద మనసుతో పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు తెలిపారు. టెక్ మహీంద్రా లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులు కు రాబోయే విద్యా సంవత్సరానికి ముందస్తుగా నోటు బుక్స్ అందజేయాలని సంకల్పం తో మాదాపూర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే 200 మంది విద్యార్థులు కు ప్రత్యూష ఆమె మిత్రులు కల్సి బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన రావు, ఉపాధ్యాయులు పాల్గొని యువ దాతలను అభినందించినట్లు మోహన్ రావు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**రాయపర్తి అక్షిత ప్రతినిది**



మండల కేంద్రంలో మాజీ టీపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై సుమారు 30 కుటుంబాల బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో మహమ్మద్ రజియా బేగం, మహబూబా, నైమా రేష్మ నూరున్ సక్రుణ్, జయ బుల్ నసీమా,రజియా మరియు యాకూబ్ పాషా జహీర్ హైమద్ రఫీ ఎస్కే పాషా యాకుబ్ పాషా చాంద్ పాషా అబ్దుల్ సర్వర్ వున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు హమ్య నాయక్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు యుత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రంలో మాజీ టీపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై సుమారు 30 కుటుంబాల బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో మహమ్మద్ రజియా బేగం, మహబూబా, నైమా రేష్మ నూరున్ సక్రుణ్, జయ బుల్ నసీమా,రజియా మరియు యాకూబ్ పాషా జహీర్ హైమద్ రఫీ ఎస్కే పాషా యాకుబ్ పాషా చాంద్ పాషా అబ్దుల్ సర్వర్ వున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు హమ్య నాయక్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు యుత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్





## బ్రిలియంట్ వరల్డ్ స్కూల్ లో ఇఫ్తార్ విందు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన భారతదేశంలో ఐక్యతను చాటుటకు, ముస్లిం సోదరులకు స్థానిక బ్రిలియంట్ వరల్డ్ స్కూల్ మిర్యాలగూడ ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సహోదరీ సహోదరులకు, ఆ పాఠశాలల చైర్మన్ జగన్ సింగుపురం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అవేజ్ బాబా మహమ్మద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, అనేక సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన మన దేశంలో ఇలాంటి కార్యక్రమాలు జరగటం జాతి ఐక్యతకు చిహ్నం అని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ముస్లిం సహోదరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పురపాలకలో ఏసీబీ వలలో చిక్కిన ఎలెక్ట్రికల్ ఏఈ..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ అవినీతి అధికారులను కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు,ఎసిబి అధికారులు దాడుల్లో మరో అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు,వివరాలలోకి వెళితే జీడిమెట్ల డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న ఎలెక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి...దుండిగల్ పురపాలక పరిధి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్.లోపనిచేస్తున్నాడు,దొమ్మరపోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేట్ కు చెందిన ఓ వ్యక్తి కి సంబందంచిన 11కెవి లైన్ సిఫ్టింగ్ ఎస్టీమేషన్ వేసేందుకు 30 వేలు లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు,బాధితుని సమాచారంతో ఈ నెల 27 మధ్యాన్నం 2.45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వార ప్యాంట్ జోబులో పెట్టుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు,సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవచ్చరాలుగా దొమ్మరపోచంపల్లి సబ్ డివిజన్ లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం,అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు,ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు,సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

# ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి...!

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి...!!

## సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా...!!!




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జనగామ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక జనగామ ఆర్డీవో గోపి కృష్ణకి అందజేయడం జరిగింది... అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని... అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం... కొత్త పెన్షన్లు... ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. ఎవరైనా చనిపోతే ఆ ఇండ్లలో వేయకుండా డైరెక్ట్ గా స్మశానానికి తీసుకెళ్లి దాన సంస్కారాలు చేసుకుంటున్నారు అని అన్నారు. రేషన్ షాప్ ద్వారా 16 రకాల వస్తువులు ఇవ్వాలి... రైతులకు ఎకరానికి పంట ఎండిపోయిన పంటకు ఎకరానికి 50,000 ఇవ్వాలి... దేవాదుల కాలువ ద్వారా చెరువులు కుంటలు నింపాలి అని అన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ... దోమలు కుక్కలు కోతులు వీటిని నివారించాలని అన్నారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి హోలియా, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్న వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్, మంగ వీరయ్య, బూడిది ప్రశాంత్, పాము కుంట్ల చందు, పాము శ్రీకాంత్, నాయకులు సుమ, సౌందర్య, ధరావత్ మహేందర్, మున్సిపట్ల జయ, మల్లేష్, రాజ్, సుధాకర్, ఉపేందర్, ఎర్ర అనిత, కమల, ఆనంద్, సంపత్, హరీష్, వసంత, అనిత, పద్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుక పంపిణీ చేసినదౌల్తాబాద్ మండల మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ముస్లిం సోదరులందరూ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం జరిగిందని ఉమ్మడి దౌల్తాబాద్ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ ఎంతో పవిత్రమైన అతిపెద్ద పండుగ. మీ పండుగను ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో అందరితో ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్ర మాసంగా భావించే రంజాన్



నెలలో పేద ధనిక తేడా లేకుండా అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సయ్యద్ నగర్ గ్రామంలో తన వంతు సహకారంగా పేద కుటుంబాలకు రంజాన్ కానుకలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాలలో చాలామంది ముస్లిం కుటుంబాలు పేదరికంతో మగ్గుతున్నాయని మానవత్వంతో దాతలు సహకరించి పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ బాబు, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**




భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఉద్యమించాలని (ఏ ఐ టి యు సి) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాంపల్లిలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశం లో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఇప్పుడు సమస్యల నిలయము గా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏ ఐ టి యు సి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# సినిమా
CINEMA








## అందుకే జాన్వీ కపూర్, అనన్య పాండేతో నటించాలని ఉంది..!

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న చిత్రం 'సికందర్'. ఈ మూవీ ఈ నెల 30న విడుదల కానున్నది. మూవీ ప్రమోషన్స్‌లో సల్మాన్ పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యువ హీరోయిన్లు జాన్వీ కపూర్, అనన్య పాండేతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నానని తెలిపాడు. అయితే, వయసు వ్యత్యాసం కారణంగా అందరూ తనను విమర్శించే ఛాన్స్ ఉందని వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో సల్మాన్ మాట్లాడుతూ యువ హీరోయిన్లతో కలిసి పని చేసేది వారికి పెద్ద వేదిక, అవకాశాలు ఇవ్వడానికి మాత్రమేనన్నారు. తాను అనన్య, జాన్వీతో కలిసి పని చేయాలనుకుంటే తనను జనం ఇబ్బందిపడుతారని.. వయసు వ్యత్యాసం గురించి మాట్లాడుతారని.. అయినా వారితో కలిసి పని చేస్తానని చెప్పాడు. గతంలో చాలామంది నటులతో కలిసి ఏదైనా చేయాలని ఓ నిర్మాతకు సూచించానని.. కానీ, ప్రస్తుత జనరేషన్ ఒకరితో ఒకరు కలిసి పని చేసేందుకు నిరాకరించినట్లు చెప్పాడు. మల్టీస్టారర్ సినిమాలు చేయడం సౌకర్యవంతంగా ఉంటుందని.. ఎందుకంటే అభిమానలంతా కలిసి వచ్చి సినిమాను హిట్ చేసినట్లుగా ఉంటుందన్నారు. తాము 100-200 రోజులు పని చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ నటిస్తున్న సికిందర్ మూవీని పెన్ స్టూడియో బ్యానర్‌పై సాజిత్ నదియవాలా నిర్మిస్తున్నారు.





## హ్యాపీ బర్త్ డే రామ్ చరణ్.. చిరుత టూ గేమ్ ఛేంజర్

మెగాస్టార్ చిరంజీవి టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎలాంటి సంచలనాలు సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన తనయుడిగా రామ్ చరణ్ ఇండస్ట్రీలోకి వస్తున్నాడంటే అభిమానుల అంచనాలు ఎలా ఉంటాయి. ఏ మాత్రం తేడా కొట్టిన కెరియర్ గల్లంతే. అదే సమయంలో మాస్ డైరెక్టర్‌గా తిరుగులేని స్టార్డమ్‌తో ఉన్న పూరి జగన్నాథ్ దర్శకత్వంలో చిరుత అనే సినిమాతో ప్రేక్షకులని పలకరించాడు రామ్ చరణ్. ఇందులో రామ్ చరణ్ ఫ్యాన్స్‌కి కావల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించాడు. పాటలు, డ్యాన్సులు, ఫైట్లు, పంచ్ డైలాగ్స్ , యాక్షన్ సీక్వెన్సులు ఇలా అన్నింటితో మెగా ఫ్యాన్స్‌ని ఫుల్ ఖుషీ చేశాడు. చిరుత సినిమా చూసి అసలు ఇది చరణ్ తొలి సినిమానేనా అని అందరు అనుకున్నారు. చిరుతతో తొలి హిట్ కొట్టిన రామ్ చరణ్ ఆ తర్వాత . తన హార్స్ రైడింగ్ పవర్ చూపించి మగధీరతో బాక్సాఫీస్ బద్దలు కొట్టాడు.

## రాజుకంటే ఎక్కువ దేవుడి కంటే తక్కువ

ఆరేళ్ల క్రితం విడుదలైన మలయాళ చిత్రం 'లూసిఫర్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయం సాధించింది. మోహన్‌లాన్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా పొలిటికల్ డ్రామాగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'ఎల్ 2: ఎంపురాన్' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. దాదాపు 180కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాపై దక్షిణాదిలో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ 'ఎంపురాన్'కు అర్థమేమిటని చర్చ సోషల్‌మీడియాలో జరుగుతున్నది. 'లూసిఫర్' అంటే క్రైవస్తంలో దైవదూత అని అర్థం. భగవంతుని ఆజ్ఞను వ్యతిరేకించి భువిపైకి వచ్చి దుష్టుడిగా మారి, మానవాళి పాపాలు చేసేందుకు ప్రేరేపించేవాడినే 'లూసిఫర్' అంటారు. ఇక సీక్వెల్ 'ఎంపురాన్' టైటిల్ అర్థం ఏమిటంటే..'రాజు కంటే ఎక్కువ.దేవుడి కంటే తక్కువ' అని అర్థం. సినిమాలో హీరో మోహన్‌లాల్ పాత్ర తాలూకు వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఈ టైటిల్ పెట్టారని తెలిసింది.





## జాతిని ఒక్కటి చేసిన నాయకుడు

నాని కథానాయకుడిగా హైదరాబాద్ నేపథ్యంలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణలో ఉంది. 'రా స్టేట్‌మెంట్' పేరుతో కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన ఫస్ట్‌గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాల్ని పెంచింది. 'ఇది కడుపుమండిన కాకుల కథ. వాటిని ఒక్కటి చేసిన తిరుగుబాటుదారుడి కథ. యువకుడు నాయకుడిగా మారి జాతిని ఒక్కటి చేసిన కథ' అంటూ గ్లింప్స్‌లో సినిమా సారాంశాన్ని చెప్పారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 26న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని తుపాకీ పట్టుకొని యుద్ధానికి సిద్ధమన్నట్లు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. హైదరాబాద్ హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, నాని పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారని, పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తామని చిత్రబృందం పేర్కొంది.

## మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



**దుబ్బాక అక్షిత ప్రతినిధి.**

రాయపోల్ మండలం లోని పలు గ్రామాల మాజీ సర్పంచులను రాయపోల్ పోలీసులు గురువారం ముందస్తు గా అరెస్టు చేసారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యం లో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.మౌనిక,రామల్ల స్వామి,కర్నాకర్,బుచ్చమ్మ, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**



రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ లో వారం రోజుల క్రితం శుక్రవారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి రాయపోల్ మండల కేంద్రంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రైతు ఎం వెంకటి కి చెందిన సుమారు 4 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో పంట చేతికి వచ్చేదని, ఇలాంటి సమయంలో అకాల వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలమట్టం అయ్యిందని వాపోయారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించి తమను ఆదుకోని తమకు నష్టపరిహారం చెల్లించాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆకునూరులో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

### అమ్మవారిని చల్లగా చూదాలని వేడుకున్న గౌండ్ల కులస్తులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలను నిర్వహించినారు. మొదటిరోజు బుధవారం గ్రామదేవతలైన పోచమ్మ, కోట మైసమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించి, రెండవ రోజు గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మహిళలు బోనాలతో బయలుదేరి శివసత్తుల పునకాలతో డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా శ్రీ రేణుక మాత ఆలయం వద్దకు చేరుకొని, అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకుని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో కుటుంబం బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ బోనాల వేడుకలను గౌడ సంఘం సభ్యులు మరియు యువకులు, మహిళలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు .

## ప్రభుత్వ సానుకూల దృక్పథం అభినందనీయం

### పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### టిపిఎస్ఫ్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

**మిర్యాలగూడ, మార్చి 27 అక్షిత ప్రతినిధి :**

పంచాయతీ కార్యదర్శుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ వైఖరిని అభినందిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ (టిపిఎస్ఫ్) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ గురువారం స్థానికంగా మాట్లాడుతూ 2019లో నియామకమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నాలుగేళ్లు దాటిన అందరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా ఇప్పటికే రెగ్యులర్ అయిన వారికి గత ప్రభుత్వం ఎఫెక్టివ్ డేట్ ఇవ్వకుండా రెగ్యులరైజ్ చేయడంవారి భవిష్యత్తులో సర్వీస్ కి సంబందించిన ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఈ అంశాన్ని ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు



మార్లు విన్నవించడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వంఈ సందర్భంగా ఎఫెక్టివ్ తేదీకి సంబంధించి చర్యలు తీసుకోవాలంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమన్నారు. కార్యదర్శుల సమస్యలపై ప్రభుత్వ సానుకూల దృక్పథంతో స్పందించిన సియం రేవంత్రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రసవాల సంఖ్యను పెంచాలి





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ సిబ్బంది రిజిస్టర్ ,ఓపి, ఇన్ పేషెంట్లు ,మందులు, ఇతర రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా? ప్రతిరోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు? ఎన్ని గర్భిణీ స్త్రీ కేసులు ఉన్నాయని? ప్రశ్నించారు. ఏమైనా సమస్యలున్నాయా ?అని ప్రశ్నించగా విద్యుత్ సమస్య ఉందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలని, ఆబార్షన్లను నియంత్రించాలని, అలాంటి వాటిని ప్రోత్సహించొద్దన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే విధంగా అర్హులైన జంటలను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ విజయ ,తదితరులు ఉన్నారు.





## ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడగా తొండపు వెంకటేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది తొండపు వెంకటేశ్వరరావు గెలుపొందినారు.తల్లాడ మండలం వెంగళ పేట గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు సాధారణ రైతు కుటుంబానికి చెందిన వాడు.న్యాయశాస్త్రంలో నాగార్జున యూనివర్సిటీ నుండి 1990లో లా పట్టా పొందినాడు.అదే సంవత్సరం లో ఉమ్మడి రాష్ట్ర బార్ కౌన్సిల్ లో ఎన్ రోల్ చెసుకున్నారు. ఖమ్మానికి చెందిన సీనియర్ న్యాయవాది బోడేపూడి వెంకటేశ్వరరావు దగ్గర జూనియర్ గా పనిచేశాడు. గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 816 ఓట్లకు గాను 717 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి ప్రకటించారు అధ్యక్షు పదవికి ముగ్గురు పోటి పడగా ఇద్దరి మద్యనే ప్రదాన పోటి జరిగింది. అధ్యక్షునిగా తొండపు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షు పదవికి విజయశాంత ప్రధాన కార్యదర్శిగా గద్దల దిలిప్ కుమార్క్రీడా కార్యదర్శి పదవికి గాను కే వివి లక్ష్మి గ్రంథాలయ కార్యదర్శి పదవికి గాను ఎస్ రాంబాబు ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి సర్వదేవబట్ల సోమశేఖర్ శర్మ ప్రకటించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. నూతన కార్యవర్గానికి సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం న్యాయవాద సమస్యల పట్ల అంకిత బావంతో పనిచేస్తామని తెలిపారు.జాయింట్ సెక్రటరీ పోస్టుకు మేకల నవీన్ కుమార్ ట్రెజరర్ పోస్ట్ కు పి నర్సింహరావు మహిళా ప్రతినిధిగా పి. ఇందిరా లు ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి తెలిపారు.

## ఇఫ్తార్ విందుకు నోచని మిర్యాలగూడ పట్టణ ముస్లింలు

**మిర్యాలగూడ మార్చి 27 అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఇఫ్తార్ విందు మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఈ సారి నోచుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ముస్లిం జనాభాను బట్టి ఇఫ్తార్ నిర్వహించేందుకు రూ.3లక్షల నుండి 5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి సుమారు రూ. 4 లక్షలు కేటాయించారు. నియోజకవర్గంలో మిర్యాల గూడ పట్టణం, మండలం, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలున్నాయి. నియోజకవర్గ ప్రధాన కేంద్రం మిర్యాలగూడ పట్టణంలోనే నియోజకవర్గ స్థాయిలో విందు ఏర్పాటు చేసే వారు. ఈ సారి అలా కాకుండా మండలాల వారిగా నిధులు కేటాయించి ఏ



మండలం అదే మండలంలో విందు నిర్వహించుకునేలా ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన నిధులు మిర్యాలగూడ మండలానికి కేటాయించారు. దీంతో మిర్యాలగూడ పట్టణంలో విందు ఏర్పాటు చేయలేదు. ప్రతి రంజాన్ కు విందు నిర్వహిస్తున్న ప్రభుత్వం మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేశారు. వాస్తవంగా మిర్యాలగూడ పట్టణంలో ముస్లిం జనాభా అధికం. అయినా స్థానికంగా పెట్టుకోకపోవడం శోచనీయమని అవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అంజద్ ఆన్నారు. రంజాన్ ఇఫ్తార్ విందులు పెట్టడం సరికాదని ఆయన అన్నారు. ఇఫ్తార్ కు కేటాయించే సుమారు రూ.6కోట్ల నిధులతో ముస్లిం యువకులు ఉపాధి, సంక్షేమ పథకాలు అందించాలని పాలకులు అందించాలని ఆయన కోరారు. విందులు వృథా అని నిర్మాణాత్మక పనులు చేపట్టి యువతకు ఉపాధి బాట చూపాలన్నారు.

## అమిరెడ్డి పద్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి, అక్షిత న్యూస్ :**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేములపల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మ మృతదేహానికి గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆమె పార్థివదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జడ రాములు యాదవ్, మాజీ సర్పంచ్ నాగవల్లి మధు,మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ హాజీ, గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు పుట్టల మట్టయ్య, ఏలే నాగేశ్వరావు, బండి మహేందర్ రెడ్డి, మాతంగి చంటి, దైద గిరి, పగడాల వెంకన్న, పుట్టల జాన్, బొంగర్ల సైదులుతో పాటు బియల్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురికి ఏడాది జైలు శిక్ష

### ఎస్ఐ కృష్ణయ్యను అభినందించిన డిఎస్ పి

**మాడ్గులపల్లి, అక్షిత న్యూస్ :**



ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురికి ఏడాది జైలు శిక్ష విదిస్తూ నల్లగొండ ప్రత్యేక కోర్ట్ ఫర్ ట్రయిల్ అఫ్ ఎస్సి, ఎస్టీ కేసెస్ కమ్ సెకండ్ ఏడిజే కోర్ట్ గురువారం తీర్పును ఇచ్చింది. ప్రాసీక్యూషన్ కథనం ప్రకారం మాడ్గులపల్లి మండలం కుక్క డ%శీ% గ్రామానికి చెందిన నకిరేకంటి శ్రీను, నకిరేకంటి రజిత భార్యభర్తలు. ఇరువురు 2020 లో తమ సొంత వరిపొలంలో వరికోత మెషిన్ తో వరికోయి స్తుండగా ఒక మడి కోసి మరొక మడిలోకి వెళ్తున్న క్రమంలో వీరి పొలం పక్కనే ఉన్న అదే గ్రామానికి చెందిన బట్టు సైదిరెడ్డికి చెందిన మడిలోకి కోత మెషిన్ పోయిందనే సాకుతో బట్టు సైదిరెడ్డి, అతని కుమారుడు బట్టు మహేందర్ రెడ్డి,భార్య బట్టు లక్ష్మమ్మ ముగ్గురు కలిసి నకిరేకంటి శ్రీనును కులం పేరుతో దూషిస్తూ, దాడి చేయడంతో నకిరేకంటి శ్రీను చేయికి తీవ్ర గాయంఅయింది. ఈ మేరకు శ్రీను భార్య నకిరేకంటి రజిత మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేయగా, అప్పటి మిర్యాలగూడ డీస్ పి వెంకటేశ్వర రావు విచారణ చేపట్టి నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కేసు విచారణ అనంతరం నిందితులు ఒక్కొక్కరికి కులం పేరుతో దూషించునందుకు 6 నెలలు,శిక్ష తోపాటు రూ. 1000జరిమానావిధించిగా,దాడి చేసినందుకు ఒక్కొక్కరికి 6నెలలు జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విదిస్తూ, రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని నల్లగొండ స్పెషల్ జడ్జి ఫర్ ఎస్సి, ఎస్టీ కేసెస్ కమ్ సెకండ్ ఏ డి జే కోర్ట్ జడ్జి రోజారమణి గురువారం తీర్పునిచ్చారు. ప్రాసీక్యూషన్ తరపున పీపీ అఖిల కేసును వాదించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## పద్మకు ఘన నివాళులు



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 28 మార్చి 2025 పేజీలు : 8


# లక్ష్య సాధనకు కృషి చేయాలి

- విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్యార్థి దశనుండే. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు.



వార్త 2లో



## రహదార్ల మెరుగుకు సీసీ రోడ్లు

వార్త 8లో



## మాజీ ముఖ్యమంత్రినీ కలిసిన... తెలంగాణ వైయస్ జగన్ అభిమాని: బొడ్డు ప్రవీణ్...

వార్త 8లో

## మీనాక్షి నటరాజన్‌ని కలిసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయం లో ఏఐసీసీ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లాలో గత పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసి న వారిని గుర్తించి వారికి చేయాలని కోరారు.



# మహిళల ఆర్థిక పటిష్టతకు కృషి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



వార్త 2లో



## పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం...!

వార్త 8లో

# లక్ష్య సాధనకు కృషి చేయాలి





## విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థి దశనుండే. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు బోధించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ముందుగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. గణితం, సైన్స్, సోషల్ ,హిందీ ,ఇంగ్లీష్ సబ్జెక్టులపై వివిధ రకాల ప్రశ్నలను అడిగారు .సరైన సమాధానాలు చెప్పిన పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆయా తరగతి గదులలో విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల లో జంక్ ఫుడ్ తినవద్దని చెప్పారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ తక్కిన పరీక్షలను బాగా రాయాలని చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని బోధించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పరుపాటి శ్రీనివాసరెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఎండి అఖిల్ చేతికి గాయమై చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గట్టిగ గ్రామంలో చిర్ర వెంకన్న గౌడ్ కాలుకు గాయమే చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిన్నాలవనజ లక్ష్మి నారాయణ, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్,స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నాల శ్రీనివాస్,పార్టీ ముఖ్య నాయకులు చిన్నాల రఘు, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి.

### మంత్రి పదవి ఇవ్వాలని నిరాహార దీక్షలు

### దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ నేటి నుండి నిరాహార దీక్ష చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది ఎర్ర కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాల వారికీ మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. పార్లమెంటరీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన విధానం మేరకు రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడా సామాజిక వర్గానికి ప్రతినిధ్యం లేదని,జనాభా దామషా ప్రకారం లంబాడీలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని లంబడి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మంత్రివర్గంలో మంత్రిగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ యొక్క నిరాహారధిక్షలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మహిళల ఆర్థిక పటిష్టతకు కృషి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు , సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు.వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయిలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు . సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమాలపై ఆయన సమీక్షించారు.సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# మాదిగల భూములల్లో అక్రమ గ్రానైట్ క్వారీ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలి

ఖమ్మం /అక్షిత బ్యూరో :



నేలకొండపల్లి మండలం చెర్వుమాదరం గ్రామంలోని నిరుపేదలైన మాదిగలకు 1974 లో ప్రభుత్వ వారు అసైన్మెంట్ భూములను 18 మంది లబ్ధిదారులు గుర్తించి వారికి భూమిని పంచి పట్టాలు ఇవ్వటం జరిగినది ఆనాడు ఉన్న భౌతిక వాతావరణ పరిస్థితుల రీత్యా వర్షాధారమైన పంటలను పండించుకుంటూ జీవిస్తున్నారు 2013 లో ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండా గ్రానైట్ క్వారీల తవ్వకాలకు అనుమతులు మంజూరు చేయగా లబ్ధిదారులతో కలిసి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయగా అట్టి గ్రానైట్ క్వారీల లీజులను ప్రభుత్వం వారు రద్దు చేసినారు. గ్రానైట్ క్వారీల రద్దు అనంతరము లబ్ధిదారులు కొందరు ప్రస్తుతము వరి పంటలను మరికొందరు మెట్ట పంటలను సాగు చేసుకుంటుండగా ప్రభుత్వ అధికారులు మరల కనీసం క్షేత్రా స్థాయి పరిశీలన లేకుండా లబ్ధిదారుల యొక్క అభిప్రాయములను తెలుసుకోకుండా లబ్ధిదారులకు కనీసం నోటీసులు ఇవ్వకుండా మరలా ప్రభుత్వ అధికారులు గ్రానైట్ క్వారీలకు ఇచ్చిన పర్మిషన్లను తిరిగి పొడిగించడం చాలా శోచనీయమని ఎంఆర్పిఎస్ బృందం తెలియజేసినది. నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ బృందం చెర్వు మాదారం వెళ్లి పంట భూములను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలన్ను తెలుసుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ ని మరియు జిల్లా మైనింగ్ ఏడి ఖమ్మం ని కలిసి వినతి పత్రము సమర్పించి తక్షణమే చెరువు మాధవరం గ్రామములో సర్వేనెంబర్ 1099 లో గ్రానైట్ క్వారీలకు ఇచ్చిన లీజులను తక్షణమే రద్దు చేయాలని కోరటం జరిగినది, గ్రానైట్ క్వారీలుతవ్వటం వలన ఇప్పటికే పంటల పండించుకుంటున్న రైతుల యొక్క పంటలపై దుమ్ము ధూళి చేరి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపినారు అట్లనే వ్యాపారులు గ్రానైట్ క్వారీ తవటం వలన భవిష్యత్తులో ఈ భూములలో ఎలాంటి పంటలు పండించుకోకుండా నిరుపేదలైన మాదిగలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని తెలిపినారు, తక్షణమే గ్రానైట్ క్వారీల తవ్వకాలను నిలుపుదల చేయకుంటే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను గ్రానైట్ క్వారీల చుట్టూ ఉన్న రైతులను మరియు గ్రామ ప్రజల సహకారంతో తీవ్రమైన ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించినారు. ఎమ్మార్పీఎస్ పరిశీలన బృందంలో జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ కట్టెకోల వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ వడ్లమూడి ప్రసాద్ మాదిగ మండల సీనియర్ నాయకులు వడ్లమూడి రామచందర్ నందిగామ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల హత్యలు సిబిఐతో విచారణ చేపట్టాలి

## రీచ్ ఇండియా సంస్థ చైర్మన్ రెవ ధరవత్ లాకు రేణుక భాయ్



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

గురువారం సూర్యాపేట ఖమ్మం రోడ్డు లోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్, రీచ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణా మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు సంసోను, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నిన్నటి రోజు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులను హత్య చేసిన దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని,న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని ఈ యొక్క హత్యలు సిబిఐతో విచారణ చేపట్టాలని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల హత్య ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన పిరికి పందా చర్య అనీ అన్నారు ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్,రెవ పంది మార్క్,పట్టణ కోశాధికారి పాస్టర్ స్పర్జన్ రాజు,పాల్వాయి అజయ్ పాస్టర్ జిల్లాలో వివిధ చర్చిల నుండి వచ్చిన పాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్ అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

రాయపర్తి అక్షిత ప్రతినిది




మండలంలోని తిరుమలయ పల్లి గ్రామంలో స్థానిక జెడ్ పి హెచ్ ఎస్, ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి టై ,బెల్ట్ ,షూస్, స్కూల్ యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలని, నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, అప్పుడు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు స్కూల్ యూనిఫామ్స్ ధరించి వెళుతుంటే మాకు కూడా అలా ఉంటే బాగుండని అనిపించింది, దానిని ఇప్పుడు నేను అమలు చేస్తున్నానని అన్నారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయ బృందం ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందింది చిప్పలపల్లి ముత్తయ్య కుటుంబానికి 12200 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల, ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద బాసటగా నిలుస్తామని జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు చేదోడు వాదోడుగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు



# వడదెబ్బ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## సాంస్కృతిక సారధి శ్రీకాంత్

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని చింతలకుంట తండా గ్రామంలో వడదెబ్బ తీవ్రత పైన ప్రజలకు తగు జాగ్రత్తల పైన సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు ఏమి పనులు ఉన్నా ఉదయం 11 గంటల వరకు చూసుకొని సాయంత్రం ఐదు గంటల తర్వాత చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధూపాటి శ్రీలత, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఆపదొస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే

- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

- నీర్నెములలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభ







**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ఆపద వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో బుదవారం రాత్రి జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ప్రజల ఓట్ల కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క పార్టీ కృషి చేయడం లేదని ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రజలతో మమేకమై ఆపద వస్తే వారికి అండగా నిలిచేది ఎర్రజెండా నేనని అన్నారు. పాలకవర్గాలు ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని విమర్శించారు. చట్టసభల్లో ప్రజా సమస్యల గురించి ప్రస్తావించే నాయకులు లేరని ఏ గ్రామానికి వెళ్లిన సమస్యలు కోకోల్లలుగా ఉన్నాయని, అనేక ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. పోరాడే వారికే గ్రామాలలో పట్టం కట్టే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అవకాశాలు ఇవ్వాలని ప్రజల్ని కోరారు. పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసే మండల నాయకత్వనికి అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం - పైళ్ళ ఆశయ్య

ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి పాలన చేస్తున్నదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర గ్రామ సభ్యులు పైల ఆశయ అన్నారు వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతు రుణమాఫీ,రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని మహాలక్ష్మి పేరిట 2500 ప్రతి మహిళకు ఇస్తామని చెప్పి వాటి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం హామీలుగానే ఇచ్చారని విమర్శించారు. పాదయాత్ర బృందం గ్రామంలో పర్యటించి పలు సమస్యలను పరిశీలించడం జరిగింది గ్రామ ప్రజలందరికీ మంచినీటిని అందించే ట్యాంకులు మెట్లు లేక గత రెండు సంవత్సరాల నుండి శుభ్రతకు కు నోచుకోలేదని ట్యాంకుల పైన మూతలు లేకపోవడంతో కోతులు అందులోనే స్థానాలు చేస్తూ కలుషితం చేస్తున్నాయని అట్టినీటినే గ్రామ ప్రజలందరూ స్నానాలకు భోజనం వండుకోవడానికి వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆసిఫ్ నగర్ 100 సంవత్సరాలకు పైబడిన ఆలాద్రి బ్రిడ్జి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, తలుపుల వద్ద నూతన బ్రిడ్జి వంతెన నిర్మించాలని పాదయాత్ర బృందం డిమాండ్ చేయడం జరిగింది నీర్నెముల శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాదయాత్ర బృందం రథసారధి జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం బోయిని ఆనంద్ కందుల హనుమంతు గొరిగి సోములు గన్నెబోయిన విజయభాస్కర్ వేముల సైదులు మేడి గణేష్ చానకొండ రాము బొడిగ రజిత కొమ్ము అంజమ్మ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు నగేష్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి,బోయిని మల్లేశం, నాగటి లక్ష్మణ్, నాగటి మహేష్, బల్లెం సత్తయ్య,ఆవులమల్లేష్ ఏశబోయిన రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సెర్ప్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ అన్నారు.గురువారం, సెర్ప్ సీఈఓ డి. దివ్య దేవరాజన్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ సెర్ప్ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. యాసంగి సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్యను గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటును స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామగ్రి అందించాలన్నారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల గురించి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. గన్ని బ్యాగుల రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం గోదాములు లేని మండలాలను గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోదాములను నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ లకు సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం ఎగుమతి చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాల కలెక్టర్ లు ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. నూతన దరఖాస్తుల్లో వివరాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛను పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పింఛను మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి, ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రస్తుతం 2 లక్షల 55 వేల 262 లబ్ధిదారులు వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు సమీక్ష చేసుకొని, పింఛను తీసుకోకపోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను నవీకరించాలన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వయం సహాయక సంఘాల మహిళలతో ట్యాగింగ్ చేసి ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిల్లో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.మహిళలు చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలన్నారు. అందులో మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్ఐఆర్డి నుంచి రూ. 50 లక్షల గ్రాంట్ వస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద దుకాణాల ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ. 10 లక్షల ప్రమాద బీమా, రూ. 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యులు సరైన ధ్రువపత్రాలను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా



కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు .జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణిం చారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది? వంటి వివరాలను పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని, పెట్రోల్ బంక్ ల నిర్వహణకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హాతీరాం, ఎల్డిఎం శ్రీధర్, డీఈఓ రమేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్నుకు వన్ టైమ్ సెటిల్మెంట్ ( ఓ టి ఎస్) పథకం...!

## పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ...!!

## పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... !!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ,స్థానిక సంస్థలకు (యు ఎల్ బి) ఆస్తి పన్నుపై 90% బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓ టి ఎస్) పథకాన్ని విస్తరించిన నేపథ్యంలో ... ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలిసిందిగా గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు ఆస్తి పన్ను ( ప్రాపర్టీ ట్యాక్సీ)పై వన్ టైమ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశం.. ఈ మార్చి 31 వరకు మాత్రమే ఉందని..వన్టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి... వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు



చేయడం జరుగుతుంద న్నారు.అలాగే ఎల్ఆర్ఎస్ కి సంబందించి... గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగ .. అందులో 3713 మంది రుసుము చెల్లించారని.. అలాగే..జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తు లు రాగ...1013 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని ... జనగామ పరిధిలోని కూడా కి సంబందించి 3241 దరఖాస్తు లు రాగ... ఇప్పటి వరకు 341 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని.... ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్ లను జారీ చేశామని.. మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుము పైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని... ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ప్రతి గ్రామంలో సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి

## సిపిఎం పాదయాత్ర సారథి జలల పెంటయ్య

## పల్లె పల్లె తిరుగుతున్న పాదయాత్ర

## ముగింపు సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ముట్టడి జయప్రదం చేయండి

## మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

రామన్నపేట అక్షిత ప్రతినిధి





రామన్నపేట మండల సమగ్రభివృద్ధి–ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఐదవ రోజుకు చేరుకోగా నీర్నెంల, నిధానపల్లి, తుమ్మలగూడెం, సర్నెనిగూడెం, వెల్లంకి గ్రామాలు పర్యటించాగా సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికి ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారధి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల



పెంటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో పాటు సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం, పరిపాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. నీర్నెంల గ్రామంలో ఊరికి మంచినీటిని అందించే ట్యాంక్ మెట్లు శిదిలామై సంత్సరం గడుస్తుండగా పైకి ఎక్కరాక అలాగే వదిలేయడంతో కోతులు ఎక్కి నీటిలోనే మాలమూత్రాలు విసర్జిస్తున్నాయని వాటినే ఊరంతా వాడుకుంటుందన్నారు. దాంట్లో పడి చనిపోతే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రభావం ఉందన్నారు. నిధానపల్లి, తుమ్మలగూడెం గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం వంద రూపాయలు కూలీ కూడా పడటంలేదన్నారు. తుమ్మలగూడెం చెర్వు కింద తూములు శిదిలావవస్థకు చేరి ప్రమాదంగా మారాయన్నారు. గ్రామాల లింకు రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో బస్సులు తిరగకపో వడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పాదయాత్రలో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారంకై తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

ప్రజాసమస్యల కోసం సిపిఎం చేసిన పాదయాత్రలో గ్రామాల్లో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు.సంబంధిత అధికారుల దృష్టికి సమస్యల్ని తీసుకెళ్లి పరిష్కారం జరిగే విధంగా ధర్నా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు సమస్యల ధరఖాస్తులతో ప్రజలు అధిక సంఖ్యలో



హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, వేముల సైదులు, బోడిగె రజిత, మేడి గణేష్, శానగొండ రామచంద్రం, కొమ్ము అంజమ్మ, సమన్వయ కర్తలు వనం ఉపేందర్, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్,ఆవనగంటి నగేష్, నాగటి అంజయ్య, గన్నేబోయిన శ్రీనివాస్, మెట్టు శ్రవణ్, పుట్టల ఉదయ్, ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులకు భయపడేది లేదు.. ప్రశ్నిస్తే అక్రమ కేసులా..

## హామీల అమలులో విఫలమై.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్

## బిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్

రామన్నపేట అక్షిత ప్రతినిధి



ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన నిలబడి.. ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసులు పెట్టడం సరికాదని బిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ అన్నారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేటీఆర్‌పై అక్రమంగా ఫార్ములా–ఈ కేసు పెట్టారని మండిపడ్డారు.అక్రమ కేసులు, అరెస్టులతో బీఆర్ఎస్ నేతలను మానసికంగా దెబ్బతీసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఏ రకంగా బెదిరింపులకు పాల్పడిన ప్రజల తరఫున పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. అసమర్థ విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రకటించినట్టు రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇవ్వలేదని, రూ.2 లక్షల రుణ మాఫీ పూర్తి చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## - రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మూజీబూర్ రహేమాన్

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :
యువత స్వశక్తితో ఎదగాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ జడ్పీ కోఆప్షన్ నెంబర్ ముజీబూర్ రహేమాన్ అన్నారు గురువారంతలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎండి గౌస్ నూతన ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్క్స్ షాపును జిల్లా పరిషత్ మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మూజీబూర్ రహేమాన్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వశక్తితో ఎదగాలని ఆర్థికంగా స్థిరపడి ఉన్నత శిఖరాలకు ఎదిగి యువత జీవితాల్లో స్ఫూర్తిదాయకాన్ని తేవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మౌజన్ ఇంతియాజాలం,ఎండి అబ్బాస్, ఎండి హసీబ్ ,ఎండి ఇస్మాయిల్ ,ఎండి సలీం, ఎండి జానీ ,ఎండి సుహాన్ ,ఎండి బాబా,ఎండి ఆఫ్తబ్ పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలో మనశ్శాంతి ఉపాధ్యాయుడు ఆరే రమేష్





**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఉద్యోగ విరమణ అనేది ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరి అని చార్బోలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఈనెల మార్చ్ 31న ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్జిటి ఆరే రమేష్ దంపతులకు ఆత్మీయ సన్మాన సభ పాఠశాలలో నిర్వహించి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బంధుమిత్రులు స్నేహితులు పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ కమిటీ అందరూ పాల్గొని ఉద్యోగ విరమణ పొందుతున్న ఆరే రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గత 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో వారు కొనసాగుతూ ఎంతో మంది పేద విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్ది పేదలు ఉంటున్నటువంటి ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తూ అనేక సమస్యలు పరిష్కారానికి చొరవ చూపారని పాఠశాల విద్యాభివృద్ధిలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం ఎంతో కృషి చేశారని వక్తలు అన్నారు. కార్యక్రమంలో విద్య శాఖ నుంచి విచ్చేసిన ఎంఈఓ లు హెడ్మాస్టర్లు పాఠశాల నిర్వహణ కమిటీ తల్లిదండ్రులు తోపాటుగా సామాజికవేత్తలు డాక్టర్ పాలడుగుల సురేందర్ దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ కోఆర్డినేటర్ జన్ను కోర్నెలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడు ఆర్య రమేష్ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడిగా చేసిన సేవలు ఎప్పుడు మర్చు రానివి గా ఉంటాయని తన ఉద్యోగ విరమణ అనంతరం కూడా సహమాజిక సేవలో ముందుంటానని అదే తనకు మనశ్శాంతి ఇస్తుందని ఈ సందర్భంగా తనను గుర్తించి ఆత్మీయంగా సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# వామ్మో... కోతుల బెడద..!

## ఇండ్లలో జోరబడి దాడులు..!!






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గాయాలకు గురి చేస్తున్న వైనం. మిర్యాలగూడ మండలంలోని జంకుతండలో కోతులు స్వరవిహారం చేస్తున్నాయి. కోతులు ఇండ్లలో ప్రవేశించి మహిళలు,చిన్నారి పిల్లలపై దాడులు చేసి గాయ పరుస్తున్నాయి.వేలాది కోతులు ఇండ్లలో ప్రవేశించి వస్తువులను అపహారించుకుంటున్నాయి.వున్న వస్తువులను దోచుక తింటున్నాయి.కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు వాపోతున్నారు.గత రెండేండ్ల నుండి కోతుల బెడద వున్న ప్రజలు అవస్థలు పడుతున్న విషయం తెలిసినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు.ఎప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అడవులలో వదలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# శాలిగౌరారం ఫీడర్ ఛానల్ తుర్కపల్లి వద్ద రైతుల శ్రమదానం



**శాలిగౌరారం మార్చి 27 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం ప్రాజెక్టు కు అనుసంధానంగా ఉన్న ఫీడర్ ఛానల్ పరిధిలో గుర్రపు డెక్క పేరుక పోయి నీటి రాకను అడ్డుకుంటుంది.దీంతో శాలిగౌరారం ప్రాజెక్టు కు నీరు రావడం సక్రమంగా రావడం లేదు.. రైతు సంఘం నాయకులు చామల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం, జాలోనిగూడెం, రామగిరి గ్రామాలకు చెందిన రైతులు తరలి వెళ్లి శ్రమ దానం చేశారు. ఫీడర్ ఛానల్ పరిధిలోని తుర్కపల్లి హెడ్ రెగ్యులేటర్ వద్ద పేరుక పోయిన గుర్రపు డెక్కను రైతులు శ్రమదానం తో తొలగించారు. అమ్మనబోలు జాలకుంట వద్ద మూసి నదిలోకి నీరు వృధాగా పోకుండా ఇసుక బస్తాలను అడ్డుగా వేసి శాలిగౌరారం ప్రాజెక్టులోని నీటిని మళ్ళించారు.శ్రమదానం చేసిన వారిలో ఆకుల యాదయ్య, పడాల రమేష్, పెంబళ్ల శ్రీనివాస్, వాడపల్లి అంజయ్య, పడాల రవి, తరాల సైదులు, చీమల శంకర్, పెంబళ్ల శంకర్, మాద నర్సి%శీ%హా తదితరులు ఉన్నారు.

# మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించాలి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వాడవాడలో ఘనంగా నిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ గౌరవ అధ్యక్షులు దళిత రత్న అయిత యాకయ్య, రాష్ట్ర నాయకులు కందికట్ల రాజయ్య గబ్బెట బాబు మాజీ ఎంపిటిసి రామచందర్ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు దళిత రత్న అయిత మల్లేష్, దళిత నాయకులు ఉబ్బానీ సింహాద్రి,గారే కర్ణకర్, ఐత రవి, ఐత కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దళిత రత్న అయితయాకయ్యా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాడవాడనా మతాలకు కులాలకు అతీతంగా ఏప్రిల్ నెల మహనీయుల జయంతి వేడుకలను నిర్వహించుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.



## పద్మకు ఘన నివాళులు

**వేములపల్లి, అక్షిత న్యూస్ :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో వేములపల్లి గ్రామ మాజీ లిఫ్ట్ చైర్మన్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి సతీమణి అమిరెడ్డి పద్మ సూర్యాపేట జిల్లా కోదాడ పరిధిలోని అనంతగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని శేఖర్ రెడ్డి నివాసం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచిన అమిరెడ్డి పద్మ భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం శేఖర్ రెడ్డి నివాసం నుంచి ప్రారంభమైన పద్మ అంతిమ యాత్రలో భాస్కర్ రావు పాల్గొన్నారు. భాస్కర్ రావు వెంట తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, అంగోతు హాతీరాం నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, షోయబ్, దైద జాన్సన్, యర్రమళ్ళ దినేష్, అలుగుబెల్లి గోవింద రెడ్డి, అమరారపు తిరుమలేశ్, పుట్టల పౌల్, రవీందర్ నాయక్, పందిరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రహదార్ల మెరుగుకు సీసీ రోడ్లు

### ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్లు నిర్మాణం

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామం సామినేని నాగేశ్వరరావు బజారులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొట్టే సైదేశ్వరరావు,శెట్టి రామచంద్రరావు కృషితో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్లను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవూరు గ్రామం అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాధం సత్యనారాయణ, వి సుధాకర్ రెడ్డి,భూతం సత్యనారాయణ, భూతం మధు, మిత్తినేని రమేష్, స్వామినేని నరసింహారావు, భార్గవ్, గోవర్ధన్, సాదం కోటయ్య ,ధర్మారెడ్డి, తుమ్మల వెంకట్రావు,కొమ్ము కొండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రినీ కలిసిన... తెలంగాణ వైయస్ జగన్ అభిమాని: బొడ్డు ప్రవీణ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని... తాడిపల్లి వారి నివాసంలో జగనన్నను కలిసి 15 సంవత్సరాలుగా... తెలంగాణలో పార్టీ గురించి పనిచేస్తున్న మమ్ములను గుర్తించాలని... వారిని అన్ని విధాలుగా మీ సహకారం. మీ ఆశీర్వాదం... తెలంగాణ అభిమానుల కు ఉండాలని... జగనన్నకు నేను తెలంగాణలో చేసినటువంటి కార్యక్రమాలను తెలియజేసి... జగనన్న నీకు నేను అన్ని విధాలుగా అండగా ఉంటానని... ఇప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను ఉన్నానని... పార్టీ నీకు అన్ని విధాలుగా సపోర్ట్ గా ఉంటుందని ధైర్యం చెప్పారు. జగనన్న కలవడం చాలా ఆనందంగా ఉంది... మంచి మనసున్న మహా నాయకుడిని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం...!

### మైక్రో - గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభం...!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





గురువారం, జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో - గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగా, పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యంతో ఘనంగా కలెక్టర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో రూ. కోటి అరవై లక్షలతో ఈ గ్రామంలో 100 ఇళ్లకు సౌర ప్యానెల్ లు, అలాగే 100 సౌర వీధి దీపాలు, పాఠశాలలో కూడా పది సౌర ప్యానెల్ లను అమర్చారని తెలిపారు. గత ఏడు కూడా నర్మేట మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని, రెండో ప్రాజెక్టు కింద ఇక్కడ నెలకొల్పారని అన్నారు. ఇదే విధంగా మరిన్ని గ్రామాలను దత్తత తీసుకొని, సౌర ప్రాజెక్టును చేపడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు. అలాగే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద గృహాలకు కనెక్షన్ తీసుకోవచ్చని, బ్యాంకు రుణ సదుపాయం ఉందని, రాయితీ కూడా వీటికి లభిస్తుందని, అలాగే గ్రామాల్లో, పాఠశాలలో, పొలాల వద్ద కూడా ఈ సౌర ప్లాంట్ లను ఏర్పాటు చేసుకోవచ్చని, అందుకోసం ఈ పీఎం సూర్య ఘర్ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ పథకం పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుందని వెల్లడించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన సౌర శక్తి ప్రాజెక్టు నమూనాను కలెక్టర్ వీక్షించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అంతకుముందు యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సభ్యులు శైలేష్, సాయి, రాజు, చంద్రశేఖర్, సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర గూడెంలో ఘనంగా ఈదమ్మ తల్లి బోనాలు

### అమ్మవారికి బోనాలు నైవేద్యం సమర్పించి చల్లగా చూడాలని వేడుకున్న గ్రామ ప్రజలు

**డిండి / అక్షిత ప్రతినిధి :**



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం వావిల్ కోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా భక్తి, శ్రద్ధలతో జరుపుకొనే ఈదమ్మ తల్లి బోనాలను ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో భారీ జన సందోహం నడుమ పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఊరంతా బేదాభి ప్రాయాలు లేకుండా ఈ పండగ జరుపుకోవడం సంతోషంగా ఉందని వేడుకున్నారు. పాడి పంటలతో, పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ పెద్దలు ఈదమ్మా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓర్సు ముత్యాలు, మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య, బత్తుల శ్రీను మాజీ సర్పంచ్ వెంకటయ్య, తిరుపతయ్య,జగన్,వెంకటేశ్, వెంకటయ్య,గణేష్,లక్ష్మీన ారాయణ ,రాములు, సహదేవ్,రమేష్,బుచ్చయ్య,పెద్ద వెంకటయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

